# సీఎం సంకల్పం

18-9-2026 శుక్రవారం


## మోడీ కోసం దీపం వెలిగించిన బిజెపి నేతలు



# తీవ్రమవుతున్న కరువు ఛాయలు



రాచర్ల, సీఎం సంకల్పం

రాచర్ల మండలం అనుములవీడు, జెల్లివారి పుల్లల చెరువు, చినగాని పల్లె గ్రామాల్లో కరువు పరిస్థితుల గురించి ఎ .పి . రైతు సంఘం మార్కాపురం జిల్లా సహాయ కార్యదర్శి వి . రామక్రిష్ణ, రాచర్ల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి . థామస్ సాగైన పంట పొలాల పరిస్థితి పరిశీలించారు. ఈ గ్రామాల్లో సాధారణ వర్షపాతంలో 25% కంటే తక్కువ వర్షాలు కురిసాయి. వర్షాధారిత కంది, సజ్జ పంటలు మరియు బోరు కింద టొమోటో, వత్తి కొద్దిమంది మాత్రమే నాటారు. అవి కూడా ఎ ం డి పో య ా ం ు ు .

అనుమలవీడు గ్రామంలోని చెకుముకి వెంకటేశ్వర్లు గారు తాను కౌలుకు తీసుకున్న పొలంలో వేసిన సజ్జ, అంతర పంట కంది పంటను వారు పరిశీలించారు. సజ్జ, కంది పంటలు దాదాపు ఎండిపోయే పరిస్థితికి చేరుకున్నాయి. అలాగే పత్తి పంట నీరు లేక గిటకబారిపోయింది. కూకట్ల బాలకోటయ్య టమోటా పంట కూడా ఎండిపోయింది. అనుములవీడు గ్రామంలో ఆ గ్రామ సన్నకారు రైతులు షేక్ మొహిద్దీన్, బద్దీటి జేమ్స్, పసుపుల వెంకటేశ్వర్లు, బొద్దు ప్రభాకర్ పొలాల కూడా పరిశీలించడమైనది. అన్ని పంటల పరిస్థితి ఒకటే. పంటలన్నీ ఎండిపోయాయి.1996 కేంద్ర ప్రభుత్వ కరువు నిబంధనల ప్రకారం సాధారణ వర్షపాతంలో 25% వర్షము, మరియు 50% కంటే తక్కువ పొలాలు సాగు చేయడం, 33 శాతం కంటే తక్కువ దిగుబడి రావటం మొదలైనవి కరువు తీవ్రతను సూచిస్తాయి. రాచర్ల మండలంలో సాధారణ వర్షపాతంలో 25% వర్షం పడటం, మరియు 50% కంటే తక్కువ సాగు చేయడం గమనించడమైనది. పంట దిగుబడి 10 శాతం కూడా రాలేదు. కాబట్టి రాచర్ల మండలం మొత్తం కరువు ప్రభావానికి లోనైందిగా గమనించడమైనది.

కనుక రాచర్ల మండలాన్ని కరువు ప్రభావిత మండలంగా ప్రకటించాలని ఎమ్మార్వో ని, మరియు ఎమ్మెల్యే ని కోరుతున్నామని రైతు సంఘం ప్రతినిధులు తెలియజేసారు.

---

## బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం

గిద్దలూరు, సీఎం సంకల్పం




గిద్దలూరు మండలం, కృష్ణంశెట్టిపల్లె గ్రామానికి చెందిన భూపని తిరుమలయ్య కుటుంబానికి ప్రభుత్వం నుండి రూ. 10 లక్షల ఆర్థిక సాయం మంజూరు చెక్కును ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి అందించారు.లిగత జూన్ 9వ తేదీన భూపని తిరుమలయ్య ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, కంభం జగ్గంబోట్ల కృష్ణాపురం గ్రామం వద్ద ప్రమాదవశాత్తు అడవిపంది అడ్డురావడంతో తీవ్ర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దురదృష్టకర సంఘటనలో తిరుమలయ్య అక్కడికక్కడే మరణించారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు వెంటనే స్పందించి బాధితుని కుటుంబాన్ని పరామర్శించారు.అడవి జంతువు కారణంగా జరిగిన ప్రమాదం కావడం వల్ల, ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి గిద్దలూరు డి .డి .పి టి మిస్ నిషా కుమారి మరియు ఫారెస్ట్ అధికారుల ద్వారా ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. ప్రత్యేక చొరవ తీసుకుని నిరంతరం ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు.లిలినేడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి స్వయంగా మృతుని భార్య భూపని ఉమ గారు కుటుంబ సభ్యులకు రూ. 10 లక్షల చెక్కును అందజేశారు.లి లికష్ట సమయంలో ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే గారు అందించిన ప్రోత్సాహం, చూపిన చొరవ పట్ల భూపని తిరుమలయ్య కుటుంబ సభ్యులు , కృష్ణంశెట్టి పల్లె గ్రామస్థులు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.లిలికార్యక్రమంలో అటవీశాఖ అధికారులు తురిమెళ్ళ ఇంచార్జీ ఎఫ్ ఆర్ ఓ నీలిమా దేవి, వీఆర్వో శ్రీనివాసులు, సిబ్బంది , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారులి

## ఆకుల నగేష్ ఆధ్వర్యంలో మోడీ విజయ ఉత్సవాలు

### హాజరైన రాష్ట్ర బిజెపి నేతలు

గిద్దలూరు, సీఎం సంకల్పం



భారతీయ జనతా పార్టీ బీ ఎల్ ఎ డాక్టర్ ఆకుల నాగేష్ ఆధ్వర్యంలోమన ప్రియతమ నేత భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ 25 సంవత్సరాల రాజకీయ సుపరిపాలన పూర్తి చేసుకుని, భారతదేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన సందర్భంగా ఆయన 76వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.అలాగే విశ్వకర్మ జయంతి వేడుకలు కూడా జరుపుకొని శ్రీ నెమలిగుండ్ల రంగస్వామి ఆలయంలో శ్రీ నరేంద్ర మోదీ గ పేరు మీద ప్రత్యేక అర్చన జరిపించడం జరిగింది. అనంతరం ఆంజనేయ స్వామి గుడిలో దీపాలు వెలిగించడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన నాయకుల- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గిద్దలూరు అసెంబ్లీ ఇంచార్జ్ శాసనాల సరోజినీ నెమలిగుండ్ల రంగస్వామి టెంపుల్ చైర్మన్ సిద్ధం నరసింహులు రాచర్ల మండల అధ్యక్షులు దూదేకుల మహేష్ అర్ధవీడు మండల అధ్యక్షులు వీరయ్య - కూటమి నాయకులు పగిడి రామయ్య, గుమ్మా రాముడు - ఓబీసీ కార్యదర్శి వీరచక్రం , మానం శ్రీకాంత్ రెడ్డి, ఒక్క శివరామయ్య , సుబ్బారెడ్డి మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.